# 1 దేవుని గూర్చిన సిద్ధాంతము

**మనము దేవుని స్వరూపములో నిర్మించబడి యున్నాము.**

**ఆదికాండము 1 : 26 - 27**

**Gen 1:26 దేవుడు మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము; వారుసముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమిమీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియు పలికెను.**

**Gen 1:27 దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురు షునిగాను వారిని సృజించెను.**

**తండ్రి అయిన దేవుడు**
**కుమారుడైన దేవుడు**
**పరిశుద్ధాత్మయిన దేవుడు**

**వారు ఏ విధముగా త్రిత్వముగా వున్నారో, మనిషి కూడా**

**ఆత్మ**
**జీవము (ప్రాణము)**
**శరీరముగా చేయబడి వున్నాము అని పౌలు గారు తెలియజేసినారు**

**1 థెస్స 5 : 23**

**సమాధానకర్తయగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధపరచును గాక. మీ ఆత్మయు, జీవమును శరీరమును మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడయందు నిందా రహి తముగాను, సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడును గాక.**

**ఈ విషయములను గురించి మనము 130 వ పేజీలో మరి స్పష్టముగా రాబోవు దినములలో తెలిసికుందాము.**

మనిషి దేవుని రూపములో నిర్మించబడినాడు కనుక దేవునికి రూపము వున్నది

- ఆయన మనుష్య రూపంలో వున్నాడు
- ఆయన కాళ్ళు , చేతులు మరియు తల కలిగివున్నాడు
- ఆయన ఒక వ్యక్తి
- ఆయనలో భావోద్రేకములు
- వివేచించు శక్తి కలవు

వాక్యంలో ఆయన చూచెనని , మాట్లాడేనని, వినెనని మరియు ఆలోచించెనని మనము చూస్తాము.

హెబ్రీ *1:3*

ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును,ఆయన తత్వముయొక్క మూర్తి మంతమునైయుండి, తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచు, పాపముల విషయములో శుద్ధికరణము తానే చేసి, దేవదూతలకంటె ఎంత శ్రేష్ఠమైన నామము పొందెనో వారికంటె అంత శ్రేష్ఠుడై, ఉన్నత లోక మందు మహా మహుడగు దేవుని కుడి పార్శ్వమున కూర్చుండెను

- అనగా కుమారుడు తండ్రియు ఒక పోలికలోవున్నారు
- అయితే కుమారుడు నేడు ఒక దేహమును కలిగి వున్నాడు
- తండ్రి రూపముగలవాడైనప్పటికిని భౌతికమైన , స్పర్శనీయమైన శరీరము గలవాడు కాదు, తండ్రి అయిన దేవుడు ఆత్మ అయి వున్నాడు.
- అటువలె మనుషుడు కూడా ఆత్మ అయి దేహ మందు నివసించు చున్నాడు.

యేసు  కూడా నన్ను చూచిన వాడు దేవుని కూడా చూచెనని చెప్పెను.

యోహాను *10:30*  నేనును తండ్రియును ఏకమై యున్నామని వారితో చెప్పెను.

యోహాను  *14:9*  యేసు ఫిలిప్పూ, నేనింతకాలము మీ యొద్ద ఉండినను నీవు నన్ను ఎరుగవా? నన్ను చూచిన వాడు తండ్రిని చూచియున్నాడు గనుక తండ్రిని మాకు కనుపరచుమని యేల చెప్పుచున్నావు?

తండ్రి అయిన దేవుడు ఒక వృద్ధుని వాలే అనగా పెద్దవానిగా వుండవచ్చునేమో?

దానియేలు  *7:22*

ఆ మహావృద్ధుడు వచ్చి మహోన్నతుని పరిశుద్ధుల విషయములో తీర్పు తీర్చువరకు ఆలాగు జరుగును గాని సమయము వచ్చినప్పుడు ఆ పరిశుద్ధులు రాజ్యము  నేలుదురను సంగతి నేను గ్రహించితిని.

## *A.* దేవుని వ్యక్తిగత లక్షణాలు

*1* . దేవుడు ఒక వ్యక్తి - ఆయనకు ఒక రూపము కలదు

*2* . దేవుడు భావోద్రేకములు గలవాడు

మిగిలిన వ్యక్తిగత లక్షణాలను పేజీ నెంబర్ *28* లో చదవగలరు

## *B.* దేవుని నైతిక లక్షణాలు

*8* . దేవుడు గుణగణాలు కలవాడు, ఆయన పరిశుద్ధుడు , నీతిమంతుడు , కనికరము గలవాడు , దీర్ఘశాంతము గలవాడు, విస్తారమైన మంచితనము గలవాడు, మరియు క్షమా గుణము గలవాడు , సద్గుణుడు మరియు నమ్మకమైన వాడు ఇవి నైతిక లక్షణములలో కొన్ని.

మనము అటువంటి సంపూర్ణతలోనికి వెళ్ళవలెనంటే మనుషుడు మొదట ఆయన స్వభావము మరియు గుణగణాలను గ్రహించాలి.

*1* యోహాను *3 : 2*

*(1Jn 3:2)* ప్రియులారా, యిప్పుడు మనము దేవుని పిల్లలమై యున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము.

# C. దేవుని మాత్రమే చెందు గుణగణములు

*9* . దేవుడు సర్వము ఎరిగినవాడు ఆయన సర్వగణ్యుడు , ఆయన అనంత జ్ఞాని  కీర్తనలు *147 : 5*

*Psa 147:5*  మన ప్రభువు గొప్పవాడు ఆయన అధిక శక్తిగలవాడు ఆయన జ్ఞానమునకు మితిలేదు.

*10* . దేవుడు సర్వ వ్యాపకుడు అనగా ఆయన ఒకే సమయములో ప్రతి చోట ఉండగలడు.

దేవునికి మాత్రమే చెందు గుణములు *29* వ పేజీలో మనము చదువ వచ్చును.

# దేవుడు రూపము గలవాడు:

మోషే దేవుని చూచేను - సంఖ్యాకాండము 12:8

నేను గూఢభావములతో కాదు, దర్శనమిచ్చి ముఖాముఖిగా అతనితో మాటలాడుదును; అతడు యెహోవా స్వరూపమును నిదానించి చూచును. కాబట్టి నా సేవకుడైన మోషేకు విరోధ ముగా మాటలాడుటకు మీరేల భయపడలేదనెను.

మోషే దేవుని నీ పేరు ఏమని అడుగగా నేను ఉన్నవాడను అను వాడనైయున్నానని అని చెప్పెను.

యేసయ్య అబ్రాహాము పుట్టకమునుపే నేను వున్నానని చెప్పెను

యోహాను 8 : 58
యేసు అబ్రాహాము పుట్టకమునుపే నేను ఉన్నానని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను.

యేసు రోమా సైనికులతో నేనే ఆయనని చెప్పగా వారు క్రింద పడిరి

యోహాను సువార్త 18:6
ఆయననేనే ఆయననని వారితో చెప్పగా వారు వెనుకకు తగ్గి నేలమీద పడిరి.

ప్రకటన గ్రంథములో యోహాను యేసుక్రీస్తును చూడగా చాచిన వానివలె పడెను.

నేను అనువాడను ఉన్నవాడనని తెలియచేసినది యేసు క్రీస్తే, మోషేతో, అబ్రాహాముతో మరియు ఇతర ప్రవక్తలకు కనపడి మాటలాడినది యేసు క్రీస్తే.

ఈ విషయములు మనము క్రీస్తు సిద్ధాంతములో మరి వివరంగా పరిశీలిద్దాము